ఈనాడు



కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు



విద్యార్థినికి ప్రమాణపత్రం అందిస్తున్న కిరణ్ మజుందార్‌షా

# పరిశోధనలకు పెద్దపీట వేయాలి

**బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే:** విద్యార్థులకు పరిశోధనలపై ఆసక్తి కలిగించేలా ఆచార్యులు ప్రోత్సహించాలని బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్‌మజుందార్ షా పిలుపునిచ్చారు. జైన్ వి.వి.లో మూడో వార్షిక పరిశోధన సమ్మేళనాల ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఆమె ప్రమాణ పత్రాలను అందించి మాట్లాడారు. అంకుర పరిశ్రమలు, ఔషధ రంగంలో ప్రగతి, దేశాభివృద్ధికి పరిశోధనలు తోడ్పడతాయని గుర్తు చేశారు. సృజనశీలతతో కూడిన పరిశోధనలకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. విద్యార్థి దశ నుంచే పరిశోధనలు, ప్రయోగాల పట్ల ఆసక్తి కల్పించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, వి.వి. ఆచార్యులు పాల్గొన్నారు.